# బంగారు కడ్డీ

అదో ఊరు. ఊరంటే చిన్న ఊరు కాదు— నగరమే. అలాగని మహా మద్రాసంతటి నగర మనుకోరాదు. ఆంధ్రలో ప్రముఖ నగరాల్లో అదొకటి. అధునాతన రాజకీయాలు కారణంగా ఇతోధిక ప్రాముఖ్యం వహించింది కూడాను.

అందులో ఒక పేట. వీధులు విశాలంగా లేకున్నాయనవచ్చు. మధ్యాహ్నం పన్నెండు గంటలవుతుంది. అప్పుడే మబ్బు తెరదీసి ఏమీ ఎరగనట్టు —నంగనాచిలా— ఎండ వచ్చింది. రావడంలోనూ మండుతూ వచ్చింది.

ఆ సమయంలో ఓ కాయన ఆ వీధిని మెల్లగా—తాపీగా—నడుస్తూ వస్తున్నారు. వయస్సు ఏభై మూడు ప్రాంతం ఉండవచ్చు.

ఆయనను గురించి ముఖ్యంగా కొన్ని విషయాలు చెప్పడం ధర్మం. ఆయన పేరు ఆనందయ్యగారు. వారి బాల్య విషయం అలా వుంచి ఉద్యోగ ప్రవేశం దగ్గరనుంచి ప్రధాన విషయాలు చెపుతా. ఏభై రూపాయల జీతంతో ప్రవేశించారు. ప్రస్తుతం నూట యాభై. బ్యాంకిలో ఎకౌంట్ వుంది. స్వార్జితంతో నాబాకట్టి పవేశ్యయింది. ఇంతవరకూ పదమూడు ఎకరాల మాగాణీ కొన్నారు. మరి మూడెకరాలు బేరంలో వున్నాయి.

కొడుకులిద్దరు. ఆయనకు సంతానం కొడుకులు అంతే. ఇక కలుగుతారనే ఆశ కాని, కలగాలనే వాంఛ కాని—వారి గృహిణికి మాటేమో కాని—వారికి లేదు.

పెద్దబ్బాయి యల్. టి. ప్యాసయి తన కథ తను చూసుకుంటున్నాడు.

అతని పెళ్ళి విషయంలో కట్నందగ్గర ఆయన చాలా నిక్కచ్చిగా ప్రవర్తించి ఎనిమిది వేలూ చేతబడేదాకా పెళ్ళి మాట నెయ్య నివ్వనందుకు ఆయన తెగవ్వారూ, ఆడపిల్ల వారూ కొంచెం మూలుక్కున్నారు. కాని ఆయన ఆత్మగతంగా ఆ మూలుక్కు యిలా సమాధానం చెప్పుకొన్నారు. "నేను నాకోసం అంటాలు పడ్డానా? నా శ్రేయస్సుకోసం వాళ్ళు అట్టుకోనేమిగాని ఈ వేళ ఇద్దా మనుకోవచ్చు. రేపు కారణాంతరాలవల్ల ఇవ్వలేక పోవచ్చు. అప్పుడు ఎంత అవమానం వున్నా ఏమిటి లాభం? నా నెత్తి వేసుకు కూర్చుంటానా? అసలు తత్త్వం గ్రహించరేం వీళ్ళు?"

అదీగాక ఆయనకి కట్నం విషయంలో కొన్ని నిశ్చితమయిన అభిప్రాయాలున్నాయి. ఎవరయినా కదిపితే ఇలాగంటారు:

"ఈ కట్నాలు ఏర్పాటు చేసిన వాడెవడో చాలా మంచివాడు. చారిత్రకులు పరిశోధించి ఏకగ్రీవంగా "ఇతడు" అని నిర్ణయిస్తే అతని పేర చందాలు పోగుచేసి మా వూళ్ళో ఓ హాలు కట్టించి, అందులో అతని పాలరాతి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేయిస్తాను. కట్నాలు పనికి రావంటారేమిటి ఈ వెర్రి పుల్లయ్యలంతా? ఇన్యూలో కలిగిన వాడి పిల్లని, పుచ్చుకోటానికి అర్హత ఉన్నవాడికిచ్చి పెళ్ళి చేసాడు. ఇన్యూ లేనివాడు తనకి తగ్గవాళ్ళే వెతుక్కుంటాడు. ఈ కట్నాల గురించి ఇంత

## "అనంతం"

ఆందోళన ఎందుకు చేస్తారో అర్థం కాదు. ఇదో వేలం వెర్రి. ఎవడో ఒకడు—మొట్ట మొదట పనిలేక—ఏదో ఒకటి అంటేస్తాడు అవలీలగా. ఇకందరూ "తిరుమంత్రం"లా దాన్ని దొరకబుచ్చుకుంటారు. ఒక్కడైనా సరిగ్గా ఆలోచిస్తేగా."

రెండో కొడుకు ఇంజనీరింగ్ చదువు తున్నాడు. అతన్ని గురించి ఆయన అభిప్రాయం ఇది:

"వీడికి డబ్బంటే లక్ష్యం లేదు. రూపాయిని కాసీగానైనా గుర్తించడు. పిల్లకాకికేం తెలుసు ఉండేలు దెబ్బ! ఒక నెల ఏభై "ఎక్కువ" పంపమంటే పాతిక పంపానని, అక్కజ్జించి యాభై కావలిస్తే పందకి ప్రాయటం మొదలెట్టాడు. వీడి మూలంగా సిద్ధాంతికంటే ఎక్కువ రాబడదామని మానుకుంటే నీడు సర్వభక్షకుడులాగా ఉన్నదంతా తగలేశేట్టున్నాడు."


ఒకసారి హఠాత్పాటున అతని పక్క చుట్టలో అర్ధరూపాయి ఖరీదు చేసే సినిమా పత్రిక ఒకటి ఆయన కంట బడింది, దానితో వారి అభిప్రాయాలు బహిర్గతాలయినాయి. బహుశా ఏ విలేఖరైనా ఉంటే అవి పత్రికల్లో పడేవే.

"సినిమా చూడబోతే ఏం వచ్చి పోతారా? ఎందుకొచ్చిన సినిమాలు—పాడు సినిమాలు. డబ్బు దండగ—నిద్ర దండగ— అంతే. పాపం ఆమధ్య రాజగోపాలాచారి గారు సినిమాలవల్ల లాభం లేదన్నారని అంతా ఆయన్ని విమర్శించారు. ఈ సినిమా లంటే ఇంత పడిచస్తా రెందుకో? పైగా ఈ సినిమాల వాళ్ళను బాగు చేయటానికి ఈ పత్రికలు తోడు. "ఫలానా తారకు పక్క అంటే ఇష్టం," "ఫలానా నటుడికి నక్క అంటే భయం" ఇలాంటివి వీటిల్లో హెయిక్ హెడ్డింగ్స్: డబ్బంతా వాటికోసం ధారపోస్తారు వీళ్ళు."

ఇవి ఆనాటి వాక్యాలు—

ఇటీవల కారణాలవల్ల "పిసినిగొట్టు" అంటాడు తండ్రిని రెండో కొడుకు. "చండశాసనుడు" అంటాడు పెద్దకొడుకు. "ముద్దూ ముచ్చటా తెలియదు" అంటుంది గృహిణి. "లంచగొండి" అంటారు సహోద్యోగులు. పనిని గురించి ఏ మాటలన్నా ఆయన ఊరుకుంటారు కాని "లంచగొండి" అనుకుంటున్నారని తెలిస్తే మాత్రం అగ్గయి ఎదటి వాళ్ళని బుగ్గి చెయ్యాలనే సంకల్పంతో ఇలా అంటారు:

"నేనెంత కష్టపడితే వచ్చింది డబ్బు. లంచాలు పట్టాననీ అంటారేం?—చెవులు కొరుక్కుంటారేం?—కుళ్ళుమోతు మొహాలు! ఈమధ్య విపరీత వ్యాప్తిలోకి వచ్చిన పదాల్లో ఈ "లంచం" ముఖ్యాతి ముఖ్యం. (ప్రతి వాడూ "లంచగొండితనం నిర్మూలింపబడాలి" అనేవాడే! ఎవడికైనా—మానవసహజంగా— ఉపకారం చేసిపెడితే, వాడు కృతజ్ఞతా బుద్ధితో ఇస్తే పుచ్చుకోటం లంచగొండి తనమా? అబ్బెబ్బే! ఘోర కలి వచ్చిపడింది. ఇంకా ఈ బ్రాహ్మలు "కలియుగే ప్రథమ పాదే" అంటారేమిటి? "కలియుగే చతుర్థ పాదే" అనాలి గాని. ఒక్కడికీ ఒక్క పదం గురించి సరిగ్గా తెలియదు. ఏ పనిని ఏ పేరుతో పిలవాలో ఒక్కడికీ తెలియదు. "కృతజ్ఞతా బహుమానం" అన్న పదం ఉండవలసిన



"ఇదిగో నా లెదర్ బేగ్‌కు చిల్లి వున్నట్టుంది" అన్నాడు పెద్దమనిషి

చోట "లంచం" అన్న పదాన్ని ఉపయోగిస్తున్నారు. ఏ పేరు పెట్టినా అలా పుచ్చుకోటం తప్పంటారే! అలాంటి "కానుక"లు పుచ్చుకోకుండా, కేవలం "జీతపు రాళ్ళ"తోనే ఈ మేడలు కట్టారా అంటా? ఇంకా నాబోటిగాళ్ళుండబట్టే ప్రపంచం ఇలా నడుస్తోంది. లేకపోతే ఈపాటికి కాళ్ళతో మాని చేతులతో నడిచేదే."

ఒకప్పుడు వాళ్ళ చిన్నబ్బాయి ఆయనకు ఇలా వ్రాశాడు.

"నాన్నా! నా పర్సు సిటీ బస్సులో కొట్టేశారు. అందులో పాతిక రూపాయలున్నాయి. అవి లేనందువల్ల చాలా బాధపడాలి. కనక వగ్యం ఎరిగిన నీకు మరి పాతిక పంపమని వ్రాయ నవసరం లేదు."

అది చదివిన వెంటనే ఆయన ప్రక్క వాళ్ళతో ఇలా అన్నారు:

"వీడు పట్టి "వాజమ్మ." లేకపోతే జేబులో పర్సుంచుకుని ఉన్నా ఎంత జాగ్రత్త వుండాలి."

తర్వాత డబ్బుతోపాటు పంపిన ఉత్తరంలో ఇలా వ్రాశారు:

"అబ్బాయి! నీ ఈ ఉత్తరం చూశా! డబ్బు పంపమని వ్రాయటంలో నీకున్న ప్రత్యేక ప్రతిభనూ గమనించా. కాని ఈలాంటి తెలివి తక్కువ పని మరెన్నడూ చెయ్యకు. నాకు ఏభై రెండో ఏడు కూడా వెళ్ళిపోతోంది. కాని, ఇంతవరకూ నే నెవరిచేతా మోసగించబడలేదు. —ముఖ్యంగా డబ్బు విషయంలో— ఇది నాకు గర్వ కారణం కూడా: నా గర్వాన్ని నువ్వు భంగదీశావు. పాతిక రూపాయలు పారేసుకొంటావ్రా ఎవరన్నా. మళ్ళీ ఓసారి హెచ్చరిస్తున్నా — డబ్బు విషయంలో మోసపోవటంకన్న తెలివితక్కువ లేదు — నిర్ధన పురుషుడు ఎందుకూ పనికిరాడు...."

వారి అభిప్రాయాలు ఇలా ఉంటాయి. వీటినిబట్టి మిగతా విషయాల్లో మనం ఊహించుకోవచ్చు.

ఆనందయ్యగారు ఆ వీధిలో తూర్పువైపునకు నడుస్తున్నారు.

వారికి ముందు —సుమారు పదిహేను పదహారు గజాల ముందు — ఉత్తరంగానూ, దక్షిణంగానూ రెండు సందులున్నాయి.


ఆ నాలుగు మార్గాల కూడలిలో ఇంచుమించు పద్నాలుగు అంగుళాలు పొడవూ, గొడుగు కర్రంత లావూ ఉన్న ఒక "కడ్డీ" పడివుంది. దానిమీద సూర్యకాంతులు ప్రసరించి తళతళలాడిపోతోంది. ఆ పదిహేను గజాల దూరంలో ఉండగానే ఆనందయ్యగారి చూపు దానిమీద పడింది. పడడంతోటే ఎందుకో వారి బుద్ధికి బంగారపు కడ్డీ అని తోచింది. గబగబా రెండడుగులు వేశారు. ఇంతలో దక్షిణపు సందునుంచి ఒకాయన దాని దగ్గరకే వచ్చి చేత్తో తీశారు.

ఆనందయ్యగారు "తాన్న బోసు" అని కేకేద్దా మనుకున్నారు. కాని, ఎందుచేతో వారి నోరు పెగలలేదు.

ఆ మనిషి పరీక్షగా చూస్తున్నారు అటూ ఇటూ త్రిప్పుతూ. ఇంతలో ఆనందయ్యగారు దగ్గరకు చేరటమూ, ఉత్తరపు సందులోంచి మరో పెద్దమనిషి సమీపించటమూ జరిగింది.

ఆ రెండో పెద్దమనిషి మహా కంగారుగా ఉన్నాడు. నలభై ఏళ్ళుండవచ్చు. వళ్ళంతా ముచ్చెమటలూ పోస్తున్నాయి. వెంటనే మొదటి పెద్దమనిషితో ఇలా అన్నాడు:

"బాబూ! ఇది మీకు దొరికిందా? హి హి హీ ఇది నాదండీ. ఒక్క క్షణం క్రితం నేనిలా వెళ్ళాను. ఇదిగో నా "లెదర్ బాగ్"కి చిల్లున్నట్టుంది. జారిపోయింది. నే గమనించనే లేదు. అవతల వీధికి వెళ్ళాక యాదాలాపంగా సంచి నొక్కిచూస్తే లేదు. గుండెలు బాదుకుంటూ వచ్చా. నాది — కిచ్చెయ్యండి."



# బొమ్మలకొలువులో 'ఉదకమండలము' నమూనా

నిర్మాణం: కుమారి బంగారు రజనీ దేవి

"భలేవాడవయ్యా! ఇది నాది. నీవంటూ తేం? చాల్లాగ్లే వెళ్లు" అన్నాడు మొదటి పెద్దమనిషి.

తను తీర్మానమనుకున్నాడు ఆనందయ్యగారు. దిక్కు లేదు. ఆయన తీయటం కళ్ళారా చూచాడు. తనకూ, అసలువాడికీ కాకుండా మధ్యవాడిపరం కావటానికి ఆయన మనస్సు మతిరాయూ ఒప్పుకోలేదు. మళ్ళీ "మన కెందుకు పోదాం" అనుకున్నాడు. కాని, విళ్ళక అన్నాడు.

"ఇదిగో చూడండి! మీరు తియ్యటం నేను చూశాను—నేను గొప్పవాణ్ణి. నేను సాక్ష్యమిస్తా. ఆయన కోర్టులో కేసు పెడతాడు. ముందు పోలీసును కేకెయ్యనా?"

దానితో ఇద్దరూ ఉలిక్కిపడ్డారు.

"తన కింకెవరి మీద లేటని ఈ పాయన్న ఈము కి తిట్టిం డేమో" అని ఒకరూ, "నిజంగా కేకేస్తా డేమో" అని ఒకరూ ఉలిక్కిపడి ఉంటారని ఊహించుకున్నారు ఆనందయ్యగారు.

చివరికి మొదటి పెద్దమనిషి "అన్యాయంగా ఒకళ్ళ సొమ్ము నా కెందుకండీ. ఈయన దో నో కాదో అని దబాయించా—నంతే. అయినా చేజిక్కినదాన్ని ఊరికే నే వదిలేస్తాడు తమరే చెప్పండి" అన్నాడు.

ఆనందయ్యగారు: "అలా దారికి వచ్చారు బాగుంది. పోనీండి ఓ యాభై రూపాయలు ఆయన కియ్యండి. మన సొమ్ము మన కిచ్చినందుకు సంతోషంగా ఇవ్వవచ్చు ఆమాత్రం."

రెండో పెద్దమనిషి: అలాగే. ఏభై కాకపోతే వంద ఇస్తాను. ప్రస్తుతం దగ్గర లేందే. ఖర్చులకని పది రూపాయలుంటే ఏం లాభం? కాని, తమరు పెద్దమనుషుల్లాగే కనిపిస్తున్నారు. మిమ్మల్ని చూస్తే మా అన్నయ్య జ్ఞాపకానికి వస్తున్నాడు. తమ దగ్గరుంటే ఇవ్వండి. ఆ డబ్బు మీ కిచ్చి మీ దగ్గరనుండి ఆ కడ్డీ తీసుకుంటాను. పక్క పేటలో నే నెరిగిన ప్లీడరుగా రొకాయనున్నారు. వారి దగ్గర నుంచి తీసుకొచ్చి మీ కిస్తా. మీ రెక్కడుంటారో చెప్పండి. తమకి అర్జెంటు పని లేకపోతే నాతో వస్తే బాధే లేదు."

"అహా, నాకు రావటానికి తీరిక లేదు. నే నర్జంటుగా వెళ్ళాలి. ఆ...కంపెనీలో పనుంది. అది మానుకుని నాలుగు గంటల బండికి వెళ్ళాలి. నాదగ్గరా అంత డబ్బు లేదు. కాని మీ కెలాగయినా సహాయం చేస్తాను. నే నీ ఉంగరం మొన్న నే చేయించా. ఏభై ఆరు రూపాయల ఏడణా లయింది. ఇంకా కొత్త మాయ లేదు. ఇది పుచ్చుకోండి" అని ఆ మొదటి పెద్దమనిషికి అది యిచ్చి కడ్డీ తీసుకున్నారు.

వెంటనే మొదటి పెద్దమనిషి నమస్కారం చేసి ఉంగరం వేలికి పెట్టుకుని వెళ్ళిపోయాడు.

"తమమూలంగా ఈ కడ్డీ మళ్ళీ దక్కింది. మీ మేలు ఎన్నటికీ మరువలేను." తమరెక్కడుంటారో చెపితే వెళ్ళి డబ్బు తీసుకువస్తా.

"అహా, నాదేముంది లెద్దురూ. ఒకరికొకరు సహాయపడ్డమే మానవధర్మం. నేను మీరు వచ్చేటప్పటికి స్టేషనులో ఉంటా. వెయిటింగ్ రూమ్‌లో. వెళ్ళి త్వరగా రండి."

"థాంక్స్. మీరు పనిమానుకుని స్టేషనుకు రాకుండానే నేను రానూ? సెలవు—"

అని చెప్పి సైకిలు రిక్షా వస్తే ఎక్కాడు. నాలు గడుగులు దూరం వెళ్ళాక ఆపించి, "అన్నట్లు తమ పేరేమిటండీ?" అన్నాడు.

"ఆనందయ్య అంటారండీ."

"సరే మరి సెలవు."

రిక్షా సాగిపోయింది. ఆనందయ్యగారు, "మీరు బండి టైంకి రాకపోతే నా జవాబుదారీ లేదండోయ్" అని కేకేశారు.

"అహా, ఎంత మాట" అన్నాడాయన.

ఆనందయ్యగారు చాలా హుషారుగా ఉన్నాడు. "ఆయన బండి టైంకి వచ్చేస్తాడేమో! వస్తే సరే. నాకేమిస్తావ నడుగుతా. రాడేమో! రాకపోతే మరీ మంచిది. ఈత గింజకి తాటి టెంక. పిచ్చిముండాకొడుకులా ఉన్నాడే. ఎడ్రస్సడుగుతాడేమో అనుకున్నా. అడగండే? మొన్నటాదివారం పత్రికలో ధన లాభమని రాశారు. ఇదే నేమో!"

ఆనందయ్యగారు స్టేషనుకు వచ్చారు. రెండయింది. రెండు గంటల ఆరు నిముషాలకో బండి వుంది. స్టేషనంతా కలయజూచారు. అతనెక్కడా కనపడలేదు. "దురదృష్టవంతుడు ఇంకా రాకపోవట మేమిటి?" మొదటినుంచి ఆయన బుర్రలో గోచరాగోచరంగా ఉన్న దురాశ విశ్వరూపం ధరించింది. సంచి తడిమి మళ్ళీ చూసుకున్నారు. వెంటనే టిక్కెట్టు తీసుకున్నారు. బండి వచ్చి ఆగింది. మళ్ళీ ఒకసారి పరికాయించి చూశారు. అతడి జాడైనా లేదు. బండి కదలబోతూంది. ఎక్కేశారు—

ఆయన దిగవలసిన స్టేషను వచ్చేదాకా ఆనందయ్యగారి స్థితి వర్ణించలేం. ఫ్యానున్నా వళ్లు తడిసిపోతోంది. అయిదు గంట లవుతుంది. దిగి, తిన్నగా షరాబు కొట్టులోకి వెళ్ళి. పైవాళ్లు వెళ్ళేకి మెల్లగా సంచీలోంచి తీసి తూకం వెయ్యమన్నారు. నూట పన్నెండున్నర తులా లుంది. ఆనందయ్యగారి మనస్సులో రకరకాల భావాలు తలుక్కుమన్నాయి. "గీటు పెట్టండి" అన్నాడు.

తరువాత షరాబూ, ఆనందయ్యగారూ మొహముకొట్టినట్లయిపోయారు. "బాబూ! ఎవడో మిమ్మల్ని మోసగించాడు. నష్టమేమేటి?" అన్నాడు షరాబు. "మోసం కాకపోతే ఏమిటి? లోపల రాగి, పైన పూతా! నా? వీళ్ళ అంతు కనుక్కుంటా" అని తన ధోరణిలోనే లేచి తిన్నగా పోలీసు స్టేషనుకు వెళ్ళి వాళ్ళిద్దరి గుర్తులూ చెప్పారు. పోలీసువారు కేసు స్వీకరించారు—వెంటనే ఇది ఆ నగరం పోలీసు స్టేషనుకు తెలియజేయబడింది.

ఇంటికి వెళ్ళి "ఇష్" అంటూ సర్వం గృహిణీమణికి నివేదిస్తే వా రిచ్చిన అభిప్రాయ మిది:


"ఏమైనా మీరు రిపోర్టివ్వకుండా రావలసింది. అసలు పోగా దీనికి ప్రాయశ్చిత్తం చాలా ఉంటుంది. నాలుగురోజులు పోయాక వాళ్లు "మా కెవరో దొరికారు. వీళ్ళేమో చూద్దురుగాని రండి" అని పిలుస్తారు. ఖర్చులు దండగ. అదీగాక ఇలా ఎన్నిసార్లు వెళ్లాలి సుంటుందో! నాకది దొరుకుతుందనే నమ్మకం లేదు. దొరికినా మనం ఆ ఉంగరం కొనుక్కున్న దానికన్నా ఎక్కువే అవుతుంది. అది దొరకటం మా టెలావున్నా ఈ కడ్డీ పోలీసుల దగ్గిర కెళ్ళింది. మనకు హుళ్ళికి హుళ్ళి, సున్నకి సున్న." ★

## పెట్టుబడి — రాబడి

★

"ఈ పిల్ల చదువుకోసం అయిదువేలు ఖర్చుపెట్టాను. తీరా యిప్పుడది నాలుగు అయిదు వందలు వచ్చే ఆస్తి పరుణ్ణి పెళ్ళి చేసుకొంటానని గంతులేస్తోంది' అని కోపంతో ఒక గృహస్థు పక్కయింటాయనతో అన్నాడు.

'బాగుంది. మీ పెట్టుబడికి నూటికి 10 రూపాయలు కిట్టినట్టన్నమాట. ఈ రోజుల్లో నిజానికి అంతకంటె యెక్కువ వస్తుందనుకో నక్కర లేదు' అన్నాడు పక్కింటాయన.

చర్మబాధల కన్నిటికీ
సైబాల్

చర్మవ్యాధు లన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విషక్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధి కెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబీస్, మొటిమలు, తామర, కాళ్ళపగుళ్లు, వ్రణములు మొదలైన వాటిని కుదర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు
ప్రసిద్ధి చెందినది:
రమణీస్ బేబి గ్రైప్




తయారీదార్లు:
ది సౌత్ ఇండియన్
మాన్యుఫాక్చరింగ్ కో., మదుర.

డిస్ట్రిబ్యూటర్సు:
సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికింద్రాబాద్,
బరంపురం (గంజాం), బొంబాయి.